

2లో

## కస్తూరిబా బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేసిన ఎరిక్షన్ బాబు


# RK అగ్ని న్యూస్

The Power Of Truth

9441533080 - 8309890844

ఆగష్టు : 02 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 184


# మల్లన్న సేవలో సీఎం చంద్రబాబు



### - కృష్ణమ్మ కు జలహారతి

అగ్ని న్యూస్, శ్రీశైలం:రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం శ్రీశైలం శ్రీ మల్లికార్జున స్వామి, భ్రమరాంబ లను దర్శించుకున్నారు. ముఖ్యమంత్రిని ఆలయ ఈవో పెద్దిరాజు,శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తదితరులు స్వాగతించారు. దర్శనం అనంతరం వేద పండితులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు వేద ఆశీర్వచనం అందజేశారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శ్రీశైలం డ్యామ్ ను సందర్శించి కృష్ణమ్మ కు జలహారతి ఇచ్చారు.నీరు సమృద్ధిగా రావడంతో రాష్ట్రంలో పంటలు బాగా పండి,ప్రజలు సుభిక్షంగా ఉండాలని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ప్రార్థించారు. ముఖ్యమంత్రి వెంట నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి,పలువురు ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.

### ఉపాధి హామీ పథకం కింద వేసిన ఉద్యానవన పంటలను

# పరిశీలించిన డ్వామా పిడి



అగ్ని న్యూస్,పెద్దారవీడు: మండలం కేంద్రంలోని ఎన్టీఆర్ భరోసా పించన్ కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి, డ్వామా పిడి అర్జున్ రావు పాల్గొన్నారు. పింఛన్ల పంపిణీలో అలసత్వం ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సచివాలయం సిబ్బందికి సూచించారు.ప్రతి ఒక్క సచివాలయం సిబ్బంది, లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛన్లు ఇవ్వాలని తెలియజేశారు.మండలంలోని దేవరాజు గట్టు గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా వేసిన ఉద్యానవన శాఖ పంటలను డ్వామా పిడి అర్జున్ రావు పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటిన రైతులకు వెంటనే బిల్లులు మంజూరు చేయాలని సిబ్బందికి తెలియజేశారు. మొక్కల సంరక్షణలో రైతులు కీలకంగా వ్యవహరించాలని రైతులకు తెలియజేశారు. అనంతరం ఉపాధి కార్యాలయంలో సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏపీడి నిర్మలా దేవి, ఎంపీడీవో రాజ్ కుమార్, ఏపీఓ మంత్రు నాయక్, క్షేత్ర సహాయకులు, సాంకేతిక సహాయకులు, కంప్యూట్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## ఫించన్ ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి గొట్టిపాటి



అగ్ని న్యూస్, దోర్నాల: దోర్నాల పట్టణంలో గురువారం నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం లో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పాల్గొన్నారు. యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా లతో 2లో

### కే కొత్తపల్లి గ్రామ సర్పంచ్

# రాజీనామా



అగ్ని న్యూస్,మార్కాపురం: మండలంలోని కె. కొత్తపల్లి గ్రామ సర్పంచ్ ఇమ్మడి శ్రీరాములు గురువారం తన సర్పంచ్ పదవి కి రాజీనామా చేశారు. అనారోగ్య కారణాల వల్ల రాజీనామా చేస్తున్నట్లు పేర్కొంటూ,తన రాజీనామా పత్రాన్ని మార్కాపురం ఎంపీడీవో తోట చందన కి అందజేశారు. తొలగిన అడ్డంకి...గతంలో గ్రామ సర్పంచ్ గా ఇరు వర్గాలకు చెందిన వారు చెరి రెండున్నర సంవత్సరాల పదవీకాలం ఒప్పందం ప్రకారం సమ్మతి తెలిపారు.

2లో

## కస్తూరిబా బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేసిన ఎరిక్షన్ బాబు

**మొదటి పేజి తరువాయి**

అగ్ని న్యూస్,దోర్నాల: స్థానిక కస్తూరిబా బాలికల వసతి గృహం, పాఠశాలను యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్బంగా వసతి గృహంలో పరిసరాలు, వంట సామాగ్రి, వసతి గదులను పరిశీలించారు. పిల్లలకు వండిన వంటను స్వయంగా రుచి చూసారు. నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడొద్దని, విద్యార్థినులకు పౌష్టికాహారం అందించాలని కోరారు. కచ్చితంగా మెనూ ప్రకారం విద్యార్థినులకు భోజనం పెట్టాలని సూచించారు. విద్యార్థినులకు, ఉపాధ్యాయులు ఏ విధంగా బోధనలు చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. అత్యవసర సమయంలో 24 గంటలు వైద్యం అందేలా నర్సు అందుబాటులో ఉండాలని తెలిపారు. అనంతరం నూతన ఇంటర్ కాలేజీ భవన నిర్మాణాలను పరిశీలించారు.ఈయన వెంట మండల తెలుగు దేశం పార్టీ నాయకులు ఉన్నారు.

## ఫించన్ ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి గొట్టిపాటి

**మొదటి పేజి తరువాయి**

కలిసి ఆయన ఫించన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఒకే రోజు ఫించన్లు అత్యధిక మందికి,లబ్దిదారుల ఇంటి వద్ద అందచేసిన ఘనత చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కు దక్కుతుంది అని అన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వం పాలనను భ్రష్టు పట్టించిందని, ప్రస్తుతం పాలనను గాడిలో పెట్టేందుకు చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారు అని అన్నారు. ఫించన్ ల పంపిణీ కార్యక్రమంలో మండల అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కే కొత్తపల్లి గ్రామ సర్పంచ్ రాజీనామా

**మొదటి పేజి తరువాయి**

దీని ప్రకారం శ్రీరాములు పదవీకాలం ముగిసిన నేపథ్యంలో, కొత్తగా మట్టం వెంకటేశ్వర్లు ను గ్రామ సర్పంచ్ గా చేసేందుకు ఈ రాజీనామా ప్రక్రియ పూర్తి చేశారు. శ్రీరాములు రాజీనామా చేయడం తో,మట్టం వెంకటేశ్వర్లు కు లైన్ క్లియర్ అయినట్లు చెప్పవచ్చు.

## ఎంపీడీవో ఆధ్వర్యం లో పారదర్శకంగా పెన్షన్ల పంపిణీ



అగ్ని న్యూస్,మార్కాపురం: మండలంలోని గొట్టిపడియ గ్రామంలో ఎంపీడీవో తోట చందన గురువారం పెన్షన్లు అందజేశారు.గొట్టిపడియ గ్రామంలో ఉదయం 7 గంటలకు ఎంపీడీవో తో కలిసి సచివాలయం ఉద్యోగస్తులు లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి పెన్షన్లు అందించారు.అనంతరం గ్రామంలో ఎన్ని పింఛన్లు వచ్చాయి.. ఎలా అందిస్తున్నారని ఆరా తీశారు. ఎక్కడా ఎలాంటి అలసత్వానికి తావు లేకుండా పారదర్శకంగా పంపిణీ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గొట్టిపడియ పంచాయితీ సెక్రటరీ కిషోర్, వెల్ఫేర్ అసిస్టెంట్ పవన్, డిజిటల్ అసిస్టెంట్ శారద లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ వైష్ణవి లు పాల్గొన్నారు.

## మెరుగైన జీవితానికి చదువులే మాధ్యమం - ఎంపీడీవో తోట చందన



అగ్ని న్యూస్,మార్కాపురం: మండలంలోని అక్క చెరువు తండా ను మార్కాపురం ఎంపీడీవో తోట చందన గురువారం సందర్శించారు. మండల పరిషత్ పాఠశాలను తనిఖీ చేసి ఆంగ్ల రచన నైపుణ్యాలను పరీక్షించారు. ఆవాసం లోని గిరిజన పిల్లలకు ఫోలిక్ యాసిడ్ బిల్లలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో చందన మాట్లాడుతూ తల్లిదండ్రులతో కూడా మాట్లాడి పిల్లలు బాగా చదువుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుంది అని వివరించారు. మెరుగైన జీవితానికి చదువులు మాధ్యమమని, చదువుల వల్లే తాను ఈ స్థితిలో ఉన్నానని తెలియచేసారు . తల్లిదండ్రులు, గ్రామస్తులు అందరూ పిల్లలు ఉన్నత చదువులు చదివేందుకు ప్రోత్సహించాలని, డ్రాప్ అవుట్లు, బాల్య వివాహాలను అరికట్టాలని ఆమె కోరారు.

## జగనన్న కాలనీ అర్బన్ హెల్త్ సెంటర్ తనిఖీ చేసిన బీజేపీ నాయకులు



అగ్ని న్యూస్, గిద్దలూరు: పట్టణ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యం లో నంద్యాల రోడ్ జగనన్న కాలనీ అర్బన్ హెల్త్ సెంటర్ ను బీజేపీ నాయకులు జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు,జిల్లా ఎస్ సి మోర్చ ప్రధాన కార్యదర్శి మట్టే మల్ల పుల్లయ్య,రూరల్ మండలం అధ్యక్షులు కె తిరుపాల్ రెడ్డి,పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు,పట్టణ జనరల్ సెక్రటరీ మునగ నూరి రామకృష్ణ,జిల్లా కార్య వర్గ సభ్యులు ముప్పూరి శ్రీనివాసులు పాల్గొని అక్కడ డాక్టర్ భాస్కర్ రెడ్డి తో ఓ పీ లు,మందుల సప్లయ్,వైద్య పరికరాల అందుబాటు గురించి అక్కడ అవసరముఉన్న సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. అంతే కాకుండా కరెంట్ పోతే ఇబ్బంది ఉందని కావున ఇన్వెర్టర్ అవసరం,హాస్పిటల్ చుట్టూ ప్రహరీగోడ అవసరమని, హాస్పిటల్ కు ప్రత్యేకంగా బోరు లేదు అని పబ్లిక్ ట్యాప్ వాటర్ తో ఇబ్బంది గా ఉందని తెలిపారు. అంతే కాకుండా ఆయుష్ మాన్ భారత్ పథకం ద్వారా ఏర్పాటు చేయబడిన అర్బన్ హెల్త్ సెంటర్ కు వై యస్ ఆర్ పేరు పెట్టడం జరిగిందని కావున పేరును వెంటనే తొలగించాలని ఈ సమస్యల పరిష్కారంకోసం ఎం ఎల్ ఏ, జిల్లా ప్రధాన వైద్య అధికారి తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.అంతే కాకుండా పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం గృహాలు ఏర్పాటు చేస్తే నిబంధనలకు విరుద్ధంగా ఈ కాలనీ లో షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు అయ్యాయని వాటిని వెంటనే రద్దు చేయాలని,మౌలిక వసతులైన రోడ్లు, మట్టి తో వేశారని వాటిని వెంటనే సిమెంట్ రోడ్లు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

## ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు హర్షనీయం



**- ఎం.ఈ.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జీవరత్నం**

అగ్ని న్యూస్,మార్కాపురం: ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు హర్షనీయమని ఎంఈఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జీవరత్నం అన్నారు. గురు వారం దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు వర్గీకరణ సమర్థనీయమని, దీని పై రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం కల్పిస్తూ ఆదేశాలు జారీ చేసింది. విద్య, ఉద్యోగా ల్లో రిజర్వేషన్ల కోసం ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ అవసరమని జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వ ంలోని ఏడుగురు సభ్యుల ధర్మాసనం 6:1 నిష్పత్తితో తీర్పు వెలువరించింది. ఈ సం దర్భంగా జీవరత్నం మాట్లాడుతూ కనీ విని ఎరుగని రీతిలో మందకృష్ణ మాదిగ అ లుపెరగని పోరాటంలో భాగస్వామ్యులైన ప్రతి ఒక్క ఎంఆర్పిఎస్ ఉద్యమకారుల వి జయమని, వారు తెలుపుతూ ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకత్వం ఆధ్వర్యం లో న్యాయవ్యవస్థకు, దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, కృతజ్ఞతలు తెలుపుతూ మార్కాపురం పట్టణంలోని స్థానిక గడియార స్తంభం కూడలిలో హర్షం వ్యక్తం చే స్తూ, కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, కేక్ కటింగ్ చేసి, స్వీట్స్ పంచి సంబరాలు చేసుకున్నారు. అనంతరం ఈ విజయానికి మద్దతు తెలిపిన అన్ని వర్గా ల ప్రజలకు, సామాజిక ఉద్యమకారులకు, రాజకీయ నాయకులకు, మాదిగ జాతి జాతి యావత్తు తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జా తీయ నాయకుడు పందిటి కాశీ రావు మాదిగ, ఎంఈఎఫ్ నాయకులు సంజీవయ్య, అధాం, మార్కాపురం నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ నాయకుడు కిషోర్ మాదిగ, టిడి పి నాయకులు రాజు,మకం అబ్రహం, చలగాలి జకప్,పాపయ్య,మాదిగ జర్నలిస్ట్ ఫోరం సభ్యుడు సురేష్,ఎమ్మార్పీఎస్, ఎంఈఎఫ్, ఎం.జె.ఎఫ్,వి.హెచ్. పి.ఎస్, తది తర సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## స్కీం వర్కర్లపై గతం కన్నా వేధింపులు మిన్న

**- వేధింపులు మానుకోకుంటే ఉద్యమం ఉధృతం**

**- ఏపీ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి కల్పన**




అగ్ని న్యూస్,మార్కాపురం: కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడినట్లు మా పరిస్థితి తయారైందని, గత వైసీపీ ప్రభుత్వంలో కన్నా కూటమి ప్రభుత్వంలోనే రాజకీయ వేధింపులు ఎక్కువయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా రాజకీయ వేధింపులకు స్వస్తి పలక కుంటే ఉద్యమాలను ఉధృతం చేస్తామని ఆమె ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మార్కా పురం పట్టణంలోని స్థానిక సిఐటియు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి కల్పన మాట్లాడుతూ ప్రభుత్వా లు మారినప్పుడల్లా చిరుద్యోగులను రాజకీయ వేధింపులకు గురి చేయడం తగదన్నారు. ముఖ్యంగా మార్కాపురం, ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో అధికార పార్టీ నేతలు స్కీమ్ వర్కర్ల అయినా ప్రభుత్వ పాఠశాలలోని మధ్యాహ్న భో జన కార్మికులను లక్ష్యంగా చేసుకొని వేధింపులకు గురి చేస్తున్నారని, వారికి సంబంధిత శాఖల ఉన్నతాధికారులు కూ డా సహకరిస్తూ వేధింపులకు దిగడం బాధాకరమన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన జీవో 94 ప్రకారం, స్టాండింగ్ కౌ న్సిల్ ఉత్తర్వులు ప్రకారం ఎవరిని తొలగించొద్దని డీఈవో ఆదేశాలు జారీచేసిన ఉత్తర్వులు మండల కేంద్రంలోని ఎం ఈఓ లు అమలు పరచడం లేదని అన్నారు. ఎటువంటి నిబంధనలు పాటించకుండా అక్రమంగా, కార్మికుల ఆరోగ్యం బాగోలేదని , కార్మికులు తామే మానుకున్నట్టుగా కార్మికులకు సంబంధం లేకుండా వారి సంతకాలు సైతం చేసుకొని బలవంతంగా రాజీనామాల పేరుతో తొలగించడాన్ని ఆమె ఖండించారు. 24 సంవత్సరాలుగా మధ్యాహ్న భోజన కార్మి కులుగా విద్యార్థులకు వండి పిల్లలకు వడ్డిస్తూ ప్రభుత్వం సకాలంలో వేతనాలు బిల్లులు ఇచ్చిన ఇవ్వకపోయినా అప్పు లు చేసి సైతం విద్యార్థులకు వండి పెట్టామని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తమ హక్కుల సాధన కు సమ్మె బాట పట్టిన స్కీమ్ వర్కర్లకు కూటమి నేతలు సంఘీభావం ప్రకటించిన సంగతిని మర్చిపోవద్దని అన్నారు. టెంట్ల వద్దకు మా ప్రభుత్వం వస్తే మీ కోర్కెలను తీర్చడమే కాకుండా, రాజకీయ వేధింపులు కూడా లేకుండా చేస్తామ ని హామీ ఇచ్చారని తెలిపారు. మరి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్కీం వర్కర్లపై పెద్ద ఎత్తున రాజకీయ వేధింపులు మొదలయ్యాయని వాపోయారు. ప్రభుత్వ పెద్దలు స్పందించి చిరు ఉద్యోగులైన మధ్యాహ్నం భోజన కార్మి కులపై రాజకీయ వేధింపులు లేకుండా అడ్డుకట్ట వేయాలని లేకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆమె ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి డీకేఎం రఫీ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్య క్షులు గుమ్మా బాల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీలను తనిఖీ చేసిన ఉద్యాన శాఖ అధికారి



అగ్ని న్యూస్,గిద్దలూరు: మండలంలోని బురుజు పల్లి వద్ద వున్న నర్సరీలను ఉద్యా నశాఖ అధికారి విష్ణుప్రియ గురువారం తనిఖీ చేశారు. నర్సరీ లకు లైసెన్సు తప్ప నిసరిగా ఉండాలని నిర్వాహకులకు సూచించారు. ఈ సందర్భంగా ఆమె, రైతులకు పలు సూచనలు చేశారు

## పుట్టిన బిడ్డకు తల్లి పాలే మొదటి టీకా

**- ఐసీడీఎస్ సూపర్వైజర్ బుజ్జి**



అగ్ని న్యూస్,మార్కాపురం: పుట్టిన వెంటనే బిడ్డకు తల్లిపాలు తాగించడం ద్వారా బిడ్డ ఆరోగ్యవంతంగా పెరుగుతుందని తల్లి పాలే బిడ్డకు మొదటి టీకా అని అంగన్వాడి సూపర్వైజర్ బుజ్జి తెలిపారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగం గా గురువారం మార్కాపురం పట్టణం లోని తూర్పు వీధిలో ఉన్న అంగన్వాడి సెంటర్ నందు బాలింతలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే తల్లిపాలు తాగించడం వలన బి డ్డ పెరుగుదలకు అవి ఎంతగానో ఉపయోగపడతాయని, తప్పనిసరిగా తల్లిపాలను తాగించాలని తద్వారా తల్లికి పాల ఉత్పత్తి జరుగుతుందని తల్లి బిడ్డ క్షేమంగా ఆరోగ్యవంతంగా ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రవీనా, వై శిరీష, అంగన్వాడీ కార్యకర్త బి నాగమల్లేశ్వరి, ఆయా లక్ష్మి, గర్భవతులు, అంగన్వాడి పిల్లల తల్లులు హాజర య్యారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి కేవలం 499/- మాత్రమే only soft copy

## ఇచ్చిన మాట ప్రకారం పెంచిన పింఛన్లను పంపిణి చేసిన ఎరిక్షన్ బాబు



అగ్ని న్యూస్, పెద్దారవీడు: మండలంలోని పెద్దారవీడు గ్రామంలో ఎన్ టి ఆర్ భరోసా పింఛన్ పంపిణి కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొని పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం సీఎం చంద్రబాబు పెంచిన పింఛన్లను లబ్ధిదారులకు అందజేస్తున్నామని తెలిపారు. పింఛన్ లబ్ధి దారులకు స్వయంగా పింఛన్లను అందజేశారు. ఆయనతోపాటు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజుకుమార్, మండల టిడిపి అధ్యక్షుడు మెట్టు శ్రీనివాసులురెడ్డి, మాజీ అధ్యక్షులు గొట్టం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా బిసి సెల్ నాయకులు గుమ్మ గంగరాజు, మాజీ జెడ్పిటిసి జెడ్డా రవి, దేవరాజు గట్టు ఎంపీటీసీ దండ వెంకటేశ్వర రెడ్డి, గుండంచర్ల సర్పంచ్ ఇండ్ల రామకృష్ణారెడ్డి, మండల టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## పబ్లిక్ అకౌంట్స్ కమిటీలో నియామకంపై



## ముఖ్యమంత్రికి మాగుంట కృతజ్ఞతలు

అగ్ని న్యూస్,అమరావతి: 15 మంది సభ్యులు గల పబ్లిక్ అకౌంట్స్ కమిటీ నందు తనకు అవకాశం కల్పించినందుకు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కమిటీ ఎన్నికలలో మొదట 19 నామినేషన్లు రాగా, తదుపరి ఎన్నిక నుండి నలుగురు ఉపసంహరించు కోవడంతో 15 మంది సభ్యులు ఏకగ్రీవంగా నియమించబడ్డారు. అందులో నామినేషన్ వేసిన యం పి మాగుంట శ్రీనివాసులురెడ్డి సదరు కమిటీ సభ్యులుగా నియమించబడ్డారు. ఈ కమిటీ సభ్యులుగా తనను నియమింపజేసినందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉదయం నుంచే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ



అగ్ని న్యూస్,గిద్దలూరు:ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని కోటగడ్డ,బ్రిటన్ వీదులలో వార్డు సచివాలయ సిబ్బంది పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ఉదయం 6 గంటల నుంచి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వెంకటప్ప మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు పెంచిన పెన్షన్లు అమలు చేసిన ఘనత టిడిపి పార్టీ దేనని గిద్దలూరు అభివృద్ధి పథంలో దూసుకొని వెళ్లాలంటే పేద బడుగు బలహీన వర్గాలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందాలంటే గిద్దలూరు రథసారధి ఒక ముత్తుముల అశోక్ రెడ్డికే సాధ్యమని తెలిపారు

## ఇంటింటికి వెళ్లి ఫించన్లు పంపిణీ





### - పింఛన్ పంపిణీలో పాల్గొన్న కమీషనర్

అగ్ని న్యూస్,మార్కాపురం:తెల్లవారు జామున 5 గంటల నుంచి వృద్ధాప్య పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని మార్కాపురం మున్సిపల్ కమిషనర్ కిరణ్ నిర్వహించారు. బాధిత కుటుంబాల ఇంటికి వెళ్లి స్వయంగా పింఛన్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# సుప్రీం కోర్టు తీర్పుకు హర్షం వ్యక్తం చేసిన ఎరిక్షన్ బాబు



అగ్ని న్యూస్,దోర్నాల: పట్టణంలోని నటరాజ్ సెంటర్ లో గల అంబేద్కర్ విగ్రహం వద్ద ఎస్సీ వర్గీకరణ పై సుప్రీం ధర్మాసనం తీర్పును స్వాగతిస్తూ యం ఆర్ పి ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధన్యవాద సభలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. అట్టడుగు వర్గాల పట్ల సామాజిక న్యాయం గెలవాలి అనేదే తెలుగుదేశం సిద్ధాంతమని, మా నాయకుడు మందకృష్ణ మాదిగ సారథ్యంలో ఎన్నో ఏళ్ల పోరాట ఫలితం ఈరోజువచ్చిందని. అందుకుగాను ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, చంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం మందకృష్ణ మాదిగ, ప్రధాని నరేంద్ర మోడీ, చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మాదిగ జాతి ఆర్థికంగా, సామాజికంగా వారి జీవితాల్లో వెలుగులు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో యం ఆర్ పి ఎస్ నాయకులు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# హాస్టల్ ను సందర్శించిన టీడీపీ నాయకులు కందుల విఘ్నేష్ రెడ్డి



అగ్ని న్యూస్,తర్లుపాడు: మండల కేంద్రం తర్లుపాడు గ్రామం లో గల బి సి హాస్టల్ ఎస్ సి హాస్టల్లను టీడీపీ నాయకులు కందుల విఘ్నేష్ రెడ్డి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా వార్డెన్ తో మాట్లాడుతూ విద్యార్థులకు రుచి కరమైన ఆహారం అందించాలని తెలిపారు. ప్రాజెక్టు సౌకర్య ద్వారా వసతి గృహాలకు అందించిన సేవలను జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు మత్తోజు సుధాకర్ బాబు తెలియజేసారు. బీసీ వసతి గృహం అద్దె భవనం లో ఉందని ప్రభుత్వ నిర్మాణ ఏర్పాటుకు కృషి చేయాలనీ యువ నాయకులు విఘ్నేష్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమం లో యూత్ అధ్యక్షులు మేకల వెంకట్, గ్రామకమిటి అధ్యక్షులు గౌతుకట్ల సుబ్బయ్య, ఉపాధ్యాక్షులు షేక్ ఖాదర్ బాషా, సీనియర్ నాయకులు గోసు వెంకటేశ్వర్లు, ఈర్ల శ్రీనివాసులు,మాజీ కోఫ్షన్ అఫ్రోజ్, వనం మాబు బాషా, ఈర్ల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



RK అగ్ని న్యూస్ The Power Of Truth
02 శుక్రవారం , ఆగష్టు 2024

# మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యత్వ నమోదు కార్యక్రమం



అగ్ని న్యూస్,గిద్దలూరు: గిద్దలూరు పట్టణంలోని మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో రెండవ రోజు మానవతా మెంబర్షిప్ క్యాంపెయిన్ లో దాదాపు 160 మంది సభ్యులు చేరారు. ఈ యొక్క కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు పాలు వెంకట శివారెడ్డి, గౌరవాధ్యక్షులు గంజి వీరయ్య, కన్వీనర్ నర సింహులు, ట్రెజరర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు కే మూర్తి, డైరెక్టర్లు సూరె రామచంద్ర రావు,ఎల్ల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బంది ని అభినందించిన ఎస్పీ దామోదర్




విధి నిర్వహణలో అత్యంత ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బందిని అభినందించి, ప్రశంసా పత్రాలు అందచేసిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏఆర్ దామోదర్, ఐపీఎస్., గారు

అగ్ని న్యూస్, ఒంగోలు: విధి నిర్వహణలో అత్యంత ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ దామోదర్ అభినందించి, ప్రశంసా పత్రాలు అందచేశారు. తోటి సిబ్బందికి స్ఫూర్తిగా నిలుస్తూ వృత్తి నైపుణ్యంతో మరింత సమర్థవంతంగా విధులు నిర్వహించాలి అని ఈ సందర్భంగా ఆయన అన్నారు. సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ గంజాయి అక్రమ రవాణా ,అమ్మకాలకు అడ్డుకట్ట వేయుట, కోర్టు విధులను ప్రతిభావంతంగా నిర్వహించి వివిధ కేసుల్లో నిందితులకు కఠిన శిక్షలు పడేలా చేయడం ,పోలీస్ స్టేషన్ రికార్డ్స్ సక్రమ నిర్వహణ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొనుటలో కృషి చేసిన పోలీసు అధికారులు సిబ్బందిని గురువారం జిల్లా ఎస్పీ జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించి, ప్రశంసా పత్రాలను అందజేసారు.



# బహిరంగ మద్యపానానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవు



అగ్ని న్యూస్,గిద్దలూరు: పట్టణంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గిద్దలూరు అర్బన్ సీఐ వీర సోమయ్య పలు హోటళ్లపై మెరుపు దాడులు నిర్వహించారు. బహిరంగ మద్యపానానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హోటల్ యజమానులకు, గిద్దలూరు అర్బన్ సీఐ సోమయ్య స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బంది తో కలిసి తనిఖీలు చేపట్టారు.

# ముఖ్యమంత్రి పర్యటనతో దోర్నాల లో ఆగిన ట్రాఫిక్



అగ్ని న్యూస్, దోర్నాల: రాష్ట్ర ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు గురువారం శ్రీశైలంలో పర్యటించారు. ఈ నేపథ్యంలో సీఎం హెలికాప్టర్ శ్రీశైలంలో ల్యాండ్ అవ్వగానే దోర్నాల లో బస్సులను పోలీసులు నిలిపివేశారు. దీంతో ప్రయాణికులు, భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆకస్మాత్తుగా బస్సులు నిలిపివేయడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ప్రయాణికులు వాపోయారు. ఉదయం 10:30 గంటలకు నిలిపివేసిన పోలీసులు మధ్యాహ్నం 1 గంట తర్వాత శ్రీశైలం కు వదిలారు.



## నేడు శాకాంబరీ అలంకరణ లో దర్శనం ఇవ్వనున్న జగదాంబ మాత



**- భక్తులకు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశామన్న ఈఓ ఈదుల**

అగ్ని న్యూస్,మార్కాపురం: జగదాంబ సమేత మార్కండేశ్వర స్వామి వారి దేవస్థానంలో వెలసి యున్న శ్రీ జగదాంబ అమ్మవారికి మార్కండేశ్వర స్వామి వార్లకు ఆషాఢా మాసం సందర్భంగా ఆషాఢ బహుళ త్రయోదశి మాసశివరాత్రి రోజున అమ్మ వారికి శాకంబరి అలంకారం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో ఈదుల చెన్నకేశవ రెడ్డి గురువారం తెలిపారు. ఈ ఆషాఢా మాసములో అమ్మ వారికి శాకంభరి పూజ చేసుకోనుట ద్వారా పాడి ,పంటలు ,వర్షములు సమృద్ధిగా కలిగి గ్రామం సస్యశ్యామలంగా వృద్ధిచెందుతుంది అని,భక్తులు అందరు అమ్మ వారిని దర్శించి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరు అని అన్నారు.

## రేషన్ షాపు ప్రారంభించిన జవ్వాజి



అగ్ని న్యూస్,మార్కాపురం: మండలంలోని దరిమడుగు గ్రామంలో గురువారం నూతన రేషన్ షాపు ను ప్రారంభించారు. మండల టీడీపీ అధ్యక్షుడు జవ్వాజి రామాంజులరెడ్డి,డిటీలు చంద్రశేఖర్, శ్రీనివాస్ లతో కలిసి రేషన్ షాపు ప్రారంభించారు. లబ్దిదారులకు వాహనం వద్ద బియ్యం సరఫరా చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు రామాంజుల రెడ్డి, కృష్ణారెడ్డి, భాస్కర్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, డీలర్ గంగరాజు, మల్లికార్జున రెడ్డి,నల్లారెడ్డి బ్రదర్స్, సింహాద్రి,జోర్నష్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)